విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కడిగిన ముత్యంలా తిరిగి వస్తరు

కేసులెన్ని పెట్టినా భయపడేది లేదు

- కక్షపూరితంగానే కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులు
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 14 : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కక్షపూరితంగా నోటీసులు పంపిస్తున్నదని, ఎన్ని కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం, ఫార్ములా వన్, వంటి వివిధ పేర్లతో కేసులు పెడుతున్నదని, వీటిల్లో ఒక్కటి కూడా నిలిచేది లేదన్నారు. రైతు భరోసా ఈనెల 25న వేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెబుతున్నారని, గతంలోనూ వివిధ డెడ్‌లైన్లు పెట్టి కాలయాపన చేశారని విమర్శించారు. కేసీఆర్‌ను రైతుబంధు మూడు పంటలకు ఇవ్వాలని, తాము అధికారంలోకి వస్తే రూ.15 వేలు ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎక్కడ కూడా రైతు భరోసా అందించడం లేదని ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చినా అది కూడా నాలుగెకరాల లోపు వారికి మాత్రమే అందిందని, అందులోనూ చాలా మందికి రాలేదని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పంటలకు రైతుభరోసా ఎగ్గొట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 60 లక్షల మంది రైతులకు రైతుబంధు ద్వారా రూ.73 వేల కోట్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు. కౌలు రైతులకు, ఉపాధి కూలీలకు ఇస్తామన్న భరోసా ఏదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు, అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్నదని దుయ్యబట్టారు. యువతను ఆదుకుంటామని రాజీవ్ యువ వికాసం పేరుతో మోసం చేస్తున్నదని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకొని కాంగ్రెస్ నాయకులు మాట్లాడాలని హితవుపలికారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. కేసీఆర్, కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని, ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే కేటీఆర్‌కు నోటీసులు

- పాలన చేతగాకనే సీఎం డైవర్షన్ పాలిటిక్స్
- ఓటుకు నోటులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్
- రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆగ్రహం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, జూన్ 14: ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఫార్ములా-ఈ రేస్ కేసులో ప్రభుత్వం రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. పాలన చేతగాని రేవంత్ రెడ్డిని ప్రజా క్షేత్రంలోకి వెళ్తే ఎక్కడికక్కడ నిలదీస్తుండడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిండని ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు రావాలని కేటీఆర్ తాజాగా సవాల్ విసిరిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ ఇప్పటికైనా కేటీఆర్ సవాల్‌ను స్వీకరించి లై డిటెక్టర్ పరీక్షకు హాజరై తన పవిత్రతను చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్ములా-కారు రేస్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. రాజకీయంగా కేటీఆర్‌ను ఎదుర్కొనలేని ప్రభుత్వం ఏసీబీ నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తుందన్నారు. పాలకుర్తి, మహబూబాబాద్ ప్రాంతాల్లో ప్రజలు హామీల అమలుపై ఎమ్మెల్యేలను తరిమికొడుతున్నారని, కాంగ్రెస్ నేతలను ప్రజలు చీత్కరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ పనులకు వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. రైతు బీమా ద్వారా కుటుంబాలకు అండగా నిలిస్తే, రేవంత్ రెడ్డి సదరు బీమా కంపెనీకి డబ్బులు చెల్లించకుండా పథకాన్ని తొక్కి పెడుతున్నదని ఆగ్రహించారు. కాంగ్రెస్ సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు సన్నాలకు బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రూ.10 వేలు, ఇంటర్ చేసిన వారికి రూ.15వేలు, డిగ్రీ పాసైన వారికి రూ.25వేలు, పీహెచ్‌డీ పూర్తయిన వాళ్లకు రూ.లక్ష వరకు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. రైతులు, ప్రజలు, విద్యార్థులందరి నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు ఏసీబీ నోటీసుల పేరుతో కొత్త డ్రామాకు తెరలేపిండన్నారు. సమావేశంలో నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, బండ నర్సయ్యయాదవ్, కుంబాల మల్లారెడ్డి, గుండారపు కృష్ణారెడ్డి, ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, దిడ్డి రాజు, దార్ల సందీప్, రిక్కుమల్లె సంపత్, పోరండ్ల రమేశ్, కొయ్యడ రమేశ్‌గౌడ్, జవహర్‌రెడ్డి, ఇమ్మనేని అమర్‌రావు, గుండు ప్రేమ్‌కుమార్, బూర తిరుపతి, వెల్ముల శ్రీనివాస్, జక్కుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కేసులకు భయపడేది లేదు

- రాజకీయ కక్షతోనే కేటీఆర్‌కు మరోసారి నోటీసులు
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

జగిత్యాల రూరల్, జూన్ 14: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్ పేర్కొన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం గుల్లపేటలో విలేకరులతో ఆమె మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడంతో ప్రజల గొంతై ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కావాలనే రాజకీయ కక్షతోనే అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లో ఉన్న ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్ తీసుకువచ్చి తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచిన గొప్ప వ్యక్తి కేటీఆర్ అని కొనియాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకే స్కామ్‌లు అని చెప్పుకొంటూ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపేనని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఫార్ములా ఈ రేస్‌పై కేటీఆర్ అసెంబ్లీలో చర్చ పెట్టమంటే ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా పంపిన రూ.44కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ప్రభుత్వంలో లేకున్నా ఇటీవల విదేశీ పర్యటనలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అక్కడి పారిశ్రామిక వేత్తలను కోరిన గొప్ప నేత అని కొనియాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆనందరావు, కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, గుల్లపేట మాజీ సర్పంచ్ జక్కుల తిరుపతి, నాయకులు హరీశ్, చందు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షల్లో ఫీజుల దోపిడీ

ప్రశ్నించాలంటే పాంచ్ సౌ కట్టాల్సిందే!

''మణికృష్ణ.. ఓ దిగువ మధ్య తరగతికి చెందిన యువకుడు. ఉస్మానియాలో ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివిన అతడు, ఈ నెల 1న కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎడ్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యాడు. బాగానే రాశానన్న తృప్తితో ఉండగా, ఈ నెల 5న రెస్పాన్స్ షీట్‌ను బీఎడ్ పరీక్షల కన్వీనర్ విడుదల చేశారు. తనకు సంబంధించిన షీట్‌ను మణికృష్ణ పరిశీలించగా, మూడింటి సమాధానాలు సరైనవిగా కనిపించలేదు. విద్యార్థికి ఉపాధ్యాయుడు హోం వర్క్ ఇవ్వడం ఉద్దేశం ఏంటి? అన్నది ప్రశ్న! దీనికి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్నదాన్ని అభ్యాసం చేయడం అన్న ఆప్షన్‌ను మణికృష్ణ ఎంపిక చేసుకున్నాడు. కానీ, విశ్వవిద్యాలయం జారీ చేసిన రెస్పాన్స్‌షీట్‌లో ఈ ప్రశ్నకు ఉపాధ్యాయుడి పనిభారం తగ్గించుకోవడం అనే ఆప్షన్‌ను సమాధానంగా ప్రకటించారు. అలాగే, మరో రెండు ప్రశ్నలకు కీ పేపర్‌లో ఇచ్చిన సమాధానాలపై సైతం మణికృష్ణకు అభ్యంతరం ఏర్పడింది. ఎడ్‌సెట్‌కు సంబంధించిన మ్యాన్‌వల్‌ను తీసి చదివాడు. రెస్పాన్స్‌షీట్‌లో కన్వీనర్ ఇచ్చిన సమాధానాలపై అబ్జెక్షన్లు ఉంటే ఈ నెల 9 వరకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఈ నెల 21న తుది ఫలితాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. మూడు ప్రశ్నల జవాబులపై ఫిర్యాదు చేసేందుకు మణికృష్ణ సిద్ధమయ్యాడు. అయితే, ప్రతి ప్రశ్నకు సంబంధించి రూ.500 రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొనడంతో మణికృష్ణ ఖంగుతిన్నాడు. రెస్పాన్స్‌షీట్‌లోని సమాధానాలపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని పేర్కొనడం, ఫిర్యాదు కోసం ప్రశ్నకు రూ.500 చెల్లించడం ఏంటో అర్థం కావడం లేదని ఎడ్‌సెట్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాడు. అభ్యంతరానికి రూ.500 చొప్పున రుసుం కట్టాల్సిందేనని, మీరు ఉటంకించిన ప్రశ్న, జవాబు సరైనది అయితే మీకు డబ్బులు తిరిగి చెల్లిస్తామని, లేకుంటే లేదని చెప్పడంతో మణికృష్ణ బిత్తరపోయాడు. మూడు జవాబులకు అభ్యంతరాలు చెప్పాలంటే రూ.1500 చెల్లించడం తన వల్లకాదని మిన్నకుండిపోయాడు. మణికృష్ణకు ఇది ఎందుకో దోపిడీలా అనిపించింది. ఇప్పటికే ఎంట్రెన్స్ పరీక్షకు రూ.750 వసూలు చేసిన కన్వీనర్, మళ్లీ ఇప్పుడు అభ్యంతరాల పేరిట డబ్బులు అనధికార వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆయన భావిస్తున్నాడు.'' ఇది ఒక్క మణికృష్ణకు కలిగిన అనుభవమే కాదు.. రాష్ట్రంలో ఎంట్రెన్స్ రాస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు ఇదే పరిస్థితి ఎదురవుతున్నది.



- ప్రతి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కు రూ.వందల్లో ఫీజులు
- కీ పేపర్‌లో ఇచ్చిన సమాధానాలపై అబ్జెక్షన్ చెప్పాలంటే ప్రత్యేక రుసుం చెల్లించాల్సిందే
- నిరుద్యోగ యువత, విద్యార్థులను దోచుకుంటున్న సర్కారు

To access the **TS EAMCET objection facility** 2025, candidates must login using their registration number, EAMCET hall ticket number and date of birth.

Once logged in, the candidate has to map the question ID from the response sheet against the question ID of the TS EAMCET master question paper and raise objections corresponding to the options given in the master question paper only.

Each objection will cost Rs 500. Valid objections will be refunded within 7 days of the result declaration.

ప్రతి జవాబు అభ్యంతరానికి రూ.500 చెల్లించాలని చెబుతున్న నోటిఫికేషన్

ప్రవేశ పరీక్షల పేరుతో ప్రభుత్వం ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏటా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు ప్రవేశ పరీక్షలు రాస్తుండగా, దీన్ని అవకాశంగా ఉపయోగించుకుంటూ నిరుద్యోగ యువత నుంచి వివిధ రుసుముల పేరిట అడ్డగోలుగా వసూలు చేస్తున్నదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, ప్రవేశ పరీక్షల కీ పేపర్‌లో ఇచ్చిన సమాధానాలపై అబ్జెక్షన్ చెప్పాలంటే ప్రత్యేక రుసుం చెల్లించాలని నిబంధన తీసుకువచ్చింది. ప్రశ్నించాలంటే రూ.500 కట్టాల్సి వస్తున్నదని విద్యార్థులు, నిరుద్యోగులు వాపోతున్నారు.

- జగిత్యాల, జూన్ 14(నమస్తే తెలంగాణ)

అభ్యంతరాలకు వసూలు

ఒకప్పుడు ఎంట్రెన్స్ పరీక్షలు అంటే విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించి ఉన్నత చదువుల్లో ప్రవేశాలు కల్పించేవి. వీటి ఫీజులు సైతం నామమాత్రంగా ఉండేవి. అయితే, నేడు ఎంట్రెన్స్ పరీక్షల ఫీజులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికి తోడు ఎంట్రెన్స్ నిర్వాహకులు అభ్యంతరాలు చెప్పవచ్చునంటూ పేర్కొంటూ, దానిని ఆదాయమార్గంగా మార్చుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దశాబ్దం క్రితం వరకు మ్యాన్‌వల్‌గా నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్షలు పెరిగిన సాంకేతిక నైపుణ్యం నేపథ్యంలో అన్ని కంప్యూటరైజ్డ్ అయ్యాయి. ప్రతి ఎంట్రెన్స్ నిర్వహించిన తర్వాత నిర్వహణ చేస్తున్న కన్వీనర్ పేరిట రెస్పాన్స్ షీట్లు ఇస్తూ వస్తున్నారు. ఈ రెస్పాన్స్ షీట్లను విద్యార్థి ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. రెస్పాన్స్‌షీట్‌లో విద్యార్థి రాసిన జవాబులు, సరైన సమాధానాలను ఉంచుతున్నారు. ఈ సమాధానాలను చూసుకున్న విద్యార్థులకు తమకు ఎన్ని మార్కులు వస్తాయో ఫైనల్ రిజల్ట్స్ కంటే ముందే తెలిసిపోతుంది. అయితే, ఈ రెస్పాన్స్ షీట్‌లోని సమాధానాలు తుది ఫలితాలు కావని, కన్వీనర్ ఇచ్చిన సరైన జవాబులపై ఏమైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే నాలుగైదు రోజుల్లో ఫిర్యాదులు చేసుకోవచ్చునని పేర్కొంటున్నారు. అయితే, అభ్యంతరానికి రూ.500 చొప్పున విద్యార్థి చెల్లించాలని మెలిక పెడుతున్నారు. ఒకవేళ విద్యార్థి అభ్యంతరం సరైనదని తేలితే రూ.500 తిరిగి ఇస్తామని, లేకుంటే ఇవ్వమని స్పష్టం చేస్తున్నారు. ఇదే ప్రక్రియను అన్ని ఎంట్రెన్స్ పరీక్షలు చేపడుతున్నాయి. విద్యార్థుల వద్ద నుంచి అభ్యంతరాల పేరిట లక్షలాది రూపాయలను దండుకునే ప్రయత్నం నిరభ్యంతరంగా సాగుతూనే ఉందని విద్యార్థులు వాపోతున్నారు. సాంకేతిక నైపుణ్యం పెరిగి రెస్పాన్స్ షీట్లు అందుబాటులోకి వచ్చాక, అభ్యంతరాలకు రూ.500 చొప్పున వసూలు చేయడం అన్యాయం అంటున్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల బలహీనతలు గుర్తించి వారి వద్ద నుంచి ఇలా అభ్యంతరాల పేరిట డబ్బులు గుంజడం సరికాదంటున్నారు. మొన్నటి వరకు అబ్జెక్షన్లకు డబ్బులు వసూలు చేయలేదని, ఈ రెండేండ్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇదేం పద్ధతని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు స్కూటీలు ఇస్తాం, ఇంటర్ పాసైతే లక్ష రూపాయలు, డిగ్రీ పాసైతే ఐదు లక్షలు, పీజీ పాసైతే పది లక్షల పారితోషికం అంటూ మభ్యపెట్టారని, అలాగే ఓవర్‌సీస్ పథకాలకు ఇరవై లక్షల ఆర్థిక సాయం అంటూ ఊదరగొట్టారని, అవి చేసింది లేదు.. పోయింది లేదు.. కానీ, కనీసం ఎంట్రెన్స్ పరీక్షల రుసుములు, చాలెంజింగ్ ప్రశ్నలకు తీసుకునే ఫీజులనైనా మాఫీ చేయాలని యువత డిమాండ్ చేస్తున్నది.

చుక్కల్లో ఎంట్రెన్స్ పరీక్షల ఫీజులు

రాష్ట్రంలో నిర్వహిస్తున్న పలు ఎంట్రెన్స్ పరీక్షలకు సంబంధించిన ఫీజులు చుక్కల్లోకి చేరాయి. ఏటా పది వరకు ప్రధాన ఎంట్రెన్స్‌లు జరుగుతున్నాయి. ఇంటర్మీడియెట్ తర్వాత ఇంజినీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులను గ్రాడ్యుయేషన్ స్థాయిలో చదివేందుకు సంబంధించిన టీజీ ఈఏపీ సెట్ అందులో ప్రధానమైంది. ఏటా ఈ ఎంట్రెన్స్‌కు దాదాపు మూడు లక్షల నుంచి నాలుగు లక్షల మంది హాజరవుతారు. అయితే ఈ ఎంట్రెన్స్ ఫీజును పెంచేశారు. ఎస్సీ, ఎస్టీ, ఫిజికల్ హ్యాండిక్యాప్ విభాగానికి సంబంధించిన వారికి రూ.500, ఓసీ, బీసీ విభాగాల వారికి రూ.900 ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక రెండు కాంబినేషన్లకు సంబంధించిన పరీక్షలు రాస్తే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.వెయ్యి, జనరల్, బీసీ విద్యార్థులు రూ.1800 చెల్లించాలని నిర్దేశించారు. ఇది గతంతో పోలిస్తే చాలా ఎక్కువ. పాలిటెక్నిక్ డిప్లొమా చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్‌లో చేరేందుకు టీజీఈసెట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష రాసేందుకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.500, జనరల్, బీసీ విద్యార్థులు రూ.900 చెల్లించాల్సి వస్తున్నది. రాష్ట్రంలో కీలకమైన ఎంట్రెన్స్‌లు అయిన టీజీ ఐసెట్ (ఎంబీఏ, ఎంసీఏ) ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన బీఎడ్ ఎంట్రెన్స్‌లు రాసేందుకు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.550 చెల్లించాల్సి ఉంటుంది. లాసెట్‌కు సంబంధించిన ఎంట్రెన్స్ రాసేందుకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.600, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.900 చెల్లించాలని నిర్దేశించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లోని డీపెడ్, బీపెడ్ కోర్సు ఎంట్రెన్స్‌కు రూ.900, రూ.500 చొప్పున ఎంట్రెన్స్ ఫీజు చెల్లించాల్సిందే. డిగ్రీ తర్వాత పోస్టు గ్రాడ్యువేషన్ కోర్సుల కోసం నిర్వహించే సిపిగెట్ ఎంట్రెన్స్ పరీక్ష రాయాలంటే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.600, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.800 చెల్లించాల్సిందే. మళ్లీ ఎన్ని సబ్జెక్టుల్లో పీజీ ఎంట్రెన్స్ రాస్తే అన్ని సబ్జెక్టులకు రూ.400 చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తున్నది. ఇక పీజీఇసెట్ (ఇంజనీరింగ్, ఫార్మసీ) పరీక్షకు సంబంధించి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.600, జనరల్, బీసీ విద్యార్థులు రూ.1100 ఎంట్రెన్స్ ఫీజు కడుతున్నారు. ఇలా ప్రతి ఎంట్రెన్స్‌కు వందల రూపాయల చొప్పున ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫీజు వసూలు చేస్తున్నారు.

'నీట్'లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్‌లో విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూన్ 14 : నీట్-2025 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలకు చెందిన విద్యార్థులు వీ శశాంక్‌రెడ్డి 599 మార్కులు సాధించగా, బీ వర్షిత్ 556, ఆదిబా ఫిర్దోజ్ 553, జే మైథిలి 535, ఎండీ అఫ్నాన్ 513, బీ భువనకృతి 508, ఏ సాత్విక 507, జే అనూష 500 మార్కులు సాధించినట్లు చెప్పారు. నీట్ కోచింగ్‌లో డాక్టర్స్-30 ప్రత్యేక కార్యక్రమం ద్వారా కోచింగ్ అందించిన మూడో సంవత్సరంలో అల్ఫోర్స్ విజయ పరంపర కొనసాగుతుందని, ఎనిమిది మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించడం విశేషమని, సుమారు 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్ఠాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

నరేందర్‌రెడ్డి సార్ సహకారం మరువలేనిది

నీట్ ప్రిపరేషన్ మొదలయినప్పటి నుంచి చైర్మన్ నరేందర్‌రెడ్డి సార్ సహకారం మరువలేనిది. కళాశాల అధ్యాపకులను ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ, రోజూ వారీ పరీక్షల్లో వచ్చిన మార్కులు పరిశీలిస్తూ ప్రత్యేంగా ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే నాకు మంచి మార్కులు వచ్చాయి. దీంతో మంచి కళాశాలలో సీట్ వస్తుందన్న నమ్మకం వచ్చింది. ఆ తర్వాత మంచి వైద్యుడిగా సేవలందించి, ఉత్తమంగా ఎదగాలన్నదే నా ఆకాంక్ష.

శశాంక్ రెడ్డి (599 మార్కులు), అల్ఫోర్స్ జూనియర్ కళాశాల

కార్డియాలజిస్ట్ కావాలని కోరిక

కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే వైద్యుడిని కావాలనే నా కలకు మొదటి అడుగు పడింది. నాకు వచ్చిన మార్కులతో రాష్ట్రంలోని మంచి కళాశాలలో సీటు వస్తుందన్న నమ్మకం ఉంది. దీని ద్వారా ఎంబీబీఎస్ పూర్తి చేసి, పీజీలో సీటు సాధించి కార్డియాలజీ వైద్యుడిగా సేవలందించాలన్నది నా కోరిక. దాన్ని నిజం చేసుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తా.

- వర్షిత్(556 మార్కులు), అల్ఫోర్స్ జూనియర్ కళాశాల

మంచి కళాశాలలో సీట్ వస్తుంది

అధ్యాపకుల బోధనా పద్ధతుల ద్వారా నీట్‌లో మంచి మార్కులు సాధించగలిగానన్న సంతోషం ఉంది. ఈ మార్కుల ద్వారా రాష్ట్రంలోని మంచి కళాశాలలో సీట్ వస్తుంది. దీనికి మా అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం మరువలేనిది. వైద్య విద్యనభ్యసించి, రానున్న రోజుల్లో ప్రభుత్వ వైద్యురాలిగా పేదలకు సేవ చేయాలన్నదే నా కోరిక.

- అదిబా ఫిర్దోజ్ (553 మార్కులు), అల్ఫోర్స్ జూనియర్ కళాశాల

ట్రినిటీలో ఉత్తమ ఫలితాలు

విద్యార్థులను అభినందిస్తున్న దాసరి మనోహర్ రెడ్డి

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూన్ 14 : నీట్ -2025 ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, కాలేజీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా పెంపొందించారని విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాల విద్యార్థులు బీ కార్తీక్ 519 మార్కులు, మానస 504, చంద్ర శేఖర్ 501, అశ్విత 488, గౌతమి 471, శ్రీకాంత్ 470, శివప్రసాద్ 469, అఖిల్ 469, హరిశ్చంద్ర 463, అభినయ 461 మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు తెలిపారు. చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థుల కృషికి, మా అధ్యాపకుల అంకితభావానికి, తల్లిదండ్రుల విశ్వాసానికి నిదర్శనమని స్పష్టం చేశారు.

TRINITY
Proven Spectacular Results in NEET - 2025
43
NEET-2025 ఫలితాలలో కేవలం కరీంనగర్ పట్టణం నుండి సాధారణ విద్యార్థులతో
జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించిన ట్రినిటి..
519
KARTHIK B
Appl.No. 250410345990
504
MANASA M
Appl.No. 250410854357
501
CHANDRA SHEKAR M
Appl.No. 250411208877
488
ASHWITHA Y
483
SIRI KUNDANA G
481
TEJASWINI D
457
ANJANI J
456
MAYUKA K
LONG TERM NEET&IIT-JEE 2026
ADMISSIONS ARE IN PROGRESS
• Classes will commence from 20th June 2025
FEE CONCESSION TABLE NEET & IIT (ADVANCED)
For NEET Students Concession
450 Marks Above 100%
400 - 449 Marks 50%
350 - 399 Marks 25%
For IIT Students Concession
90 Percentile Above 100%
80 Percentile Above 50%
70 Percentile Above 25%
జూనియర్ ఇంటర్
అడ్మిషన్లు జరుగుచున్నవి
తరగతులు ప్రారంభమైనవి
ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి హృదయపూర్వక శుభాభినందనలు
DASARI MANOHAR REDDY GARU
Ex. M.L.A. (Peddapally)
Founder Ch